


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు 05


# హాస్పిటలే కొత్త చుట్టు ప్రక్కలంతా చెత్త



▶ కోటికి పైగా నిధులతో ఆస్పత్రి నిర్మాణం కానీ ప్రజలు భయంతోనే రావాలి ▶ హాస్పిటల్ చుట్టూ చెత్తాచెదారం మురికి నీళ్లు పిచ్చి మొక్కలతో దర్శనం ▶ ప్రహరీ గోడ లేక విష ప్రాణులు మూగజీవాలు అడవి పందులు వచ్చే అవకాశం

2 లో

పోలీసు అమరుల త్యాగాలు

## మరువలేనివి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





2లో

పోలీసు అమరవీరుల త్యాగాలు

## మరువలేనివి

- విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు. - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్. - కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్



సమాజ భద్రతకు ప్రతీకగా

## పోలీసుల త్యాగం

- మందమర్రిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం- పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం- బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్

మందమర్రి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్.

సమాజ భద్రతకు ప్రతీకగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ అన్నారు. మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ( మిగితా...2లో )



మరుగున పడ్డ తమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్ళీ

## తెరమీదికి తీసుకువచ్చాం

- ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు.

చింతలమానేపల్లి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని డబ్బా గ్రామంలోని రైతు వేదికలో 83 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ( మిగితా...3 లో )

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

**పెంచికల్పేట్ ,సూర్య మేజర్ న్యూస్ :**మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్, కుమురం భీం ఆసిఫాబాద్ అదేశం ప్రకారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్కపల్లి,పోతపల్లి,చెడ్వాయి,దరోగపల్లి గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశములో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించనివారు త్వరగా పనులు ప్రారంభించాలని, పనులు ప్రారంభమైన లబ్ధిదారులు ఇల్లు కట్టడం పూర్తి చేయాలనీ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టడానికి స్థోమత లేనివారికి, స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు, ఇందిరమ్మ ఇల్లు కట్టు కోవటానికి రుణం మంజూరు చేస్తున్నట్లు ఎంపీడీఓ ఆల్బర్ట్ తెలిపారు. ఈ రుణాలు కావలసిన వారు ఐకేపీ ఏపీఎం సంప్రదించలాని తెలిపారు.సమావేశం అనంతరం ఆయా గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ పరిశీలించారు. ఈ సమావేశంలో ఏఈ.సందీప్ కుమార్ పంచాయితీ కార్యదర్శులు,జయశ్రీ, రాకేష్, మధుకర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

బుధవారం 22 అక్టోబర్ 2025

# హాస్పిటలే కొత్త చుట్టుపక్కలంతా చెత్త

**- కోటికి పైగా నిధులతో ఆస్పత్రి నిర్మాణం కానీ ప్రజలు భయంతోనే రావాలి - హాస్పిటల్ చుట్టూ చెత్తాచెదారం మురికి నీళ్లు పిచ్చి మొక్కలతో దర్శనం - ప్రహరీ గోడ లేక విష ప్రాణులు మూగజీవాలు అడవి పందులు వచ్చే అవకాశం**

**తలమడుగు ,అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

కోటి రూపాయలకు పైగా నిధులతో తలమడుగు మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.1 కోటి 56 లక్షలతో నిర్మించగా ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. మండల ప్రజలంతా నూతనంగా ఆస్పత్రి అయిందని ఆదిలాబాద్ కు వెళ్లకుండా అన్ని సదుపాయాలు ఇక్కడే ఉంటాయని ఎంతో ఆనందంగా సంతోషం వ్యక్తం చేశారు. కానీ వాళ్ళ సంతోషం కొన్నాళ్లే మిగిలింది ఇప్పుడు హాస్పిటల్ కి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. హాస్పిటల్ చుట్టూ మొత్తం చెత్తాచెదారం మురికినీలతో పిచ్చి మొక్కలతో చెడకంపు వాసన వల్ల ప్రజలు రావడానికి వెనక ముందు అవుతున్న పరిస్థితి నెలకొంది.

## ప్రహరీ గోడ లేక ఇన్ని అవస్థలు...

నూతన ఆస్పత్రి భవనం కట్టించిన దాని చుట్టూ ప్రహరీ గోడ లేక ప్రజలు రావడానికి భయాందోళన చెందుతున్నారు. హాస్పిటల్ వెనకాలే ఆనుకొని మురికి నీళ్లతో చెత్తాచెదారంతో నిండి ఉన్న కోపు (కుంట),పక్కనే డంపింగ్ యార్డ్, పిచ్చి మొక్కలు పెరిగి ఒక పక్కన మొత్తం ఆ చెత్తాచెదారాన్ని ఆ మురికి నీళ్లతో చెడ కంపు వాసనతో ప్రహరీ గోడ లేక ఆస్పత్రి లోపల వరకు విషప్రాణులు పాములు, తేళ్లు, మూగజీవాలు, కొన్ని రోజుల కింద అడవి పందులు సైతం డంపింగ్ యార్డ్ ఆ మురికి నీళ్ల దగ్గరికి వచ్చినట్లు స్థానికులు చెప్తున్నారు. అనారోగ్యం బాగా లేక హాస్పిటల్ కి వచ్చినవాళ్లు తగ్గుతుందనుకుంటే వీటివల్ల ఆరోగ్యం పాడయ్యే అవకాశమే ఎక్కువ ఉంది. ప్రహరీ గోడ కట్టిస్తే ఆ మురికి నీళ్లు హాస్పిటల్ కి తాకకుండా చెత్తాచెదారాలు లేకుండా పిచ్చి మొక్కలు తయారు కాకుండా ఎలాంటి విషప్రాణులు, మూగజీవాలు, జంతువులు ఎలాంటివి వచ్చే అవకాశం ఉండదు. ప్రహారు లేకపోవడం వల్ల హాస్పిటల్ కి వచ్చే అధికారులకు ప్రజలకు కూడా హాని కలిగే అవకాశం ఉంది. ఎలాంటి హాని కలగక ముందే అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## హాస్పిటల్ చుట్టూ గోడ కట్టించండి... గ్రామవాసి ఆసం రవీందర్...



మా తలమడుగు గ్రామంలో పాత హాస్పిటల్ మొత్తం శిథిలావస్థలో మారడంతో మేము హాస్పిటల్ కి వెళ్లే వాళ్లం కాదు. కొత్త హాస్పిటల్ అయ్యాక మేము చాలా ఆనందపడ్డాం కానీ హాస్పిటల్ చుట్టూ చెత్తాచెదారంతో నిండిపోయి మురికి నీళ్లతో కంపు వాసన రావడం వల్ల వెళ్లడానికి మాకు ఇబ్బందిగా ఉంది. అధికారులు ఇంత పెద్ద హాస్పిటల్ కట్టించి చాలా మంచి పని చేశారు. దాని చుట్టూ గోడను కట్టించినట్లయితే ఎలాంటి విష ప్రాణులు జంతువులు మూగజీవాలు రాకుండా ఉంటాయి.

---


# సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం

**- మందమర్రిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం- పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం- బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం, సాయుధ పోలీసులు “శోక్ శస్త్” నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళు లర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారని, సంఘ నిరోధక శక్తులతో పోరాడి విరోచితులైన పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు. విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే ప్రజలు సుఖ సంతులతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి ఏఎస్ఐలు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.






---

**పోలీసు అమరుల త్యాగాలు**

# మరువలేనివి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు



మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ, పెద్దపల్లి డి సి పి కరుణాకర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరై అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా సేవలు అందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు ఆచరించిన మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలని, చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పని చేయాలని, పోలీసు అమరుల త్యాగాలు మరువలేమని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పోలీసు అమరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య రాకుండా అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి సి పి (అడ్మిన్) శ్రీనివాస్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సి పి ఓ, స్పెషల్ పార్టీ, ఏ. ఆర్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

**పోలీసు అమరవీరుల త్యాగాలు**

# మరువలేనివి

**- విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు. - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - కలెక్టర్ రాజర్షిష, ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

శాంతి భద్రతల పరిరక్షణ ,దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం మంగళవారం జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో గల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అమరవీరుల స్తూపం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమరులైన పోలీసుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేయడం తెలంగాణలోనే ప్రధమంగా ఉండటం విశేషం. స్తూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్యే అనిల్ జాదవ్,ఇతర శాఖల ఉన్నతాధికారులు పోలీసు ఉన్నతాధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగుచ్చాలతో స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా భారీ ఏర్పాట్ల మధ్య అమరవీరులను మనస్ఫూర్తిగా స్మరించుకోవడం జరిగింది. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం, దేశ రక్షణలో విధి నిర్వహణమే ముఖ్యంగా అసువులు బాసిన 191 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేంద్రరావు చదువుతూ స్మరించుకోవడం జరిగింది. మొదటగా ఉన్నతాధికారులు అందరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనాన్ని సమర్పించి, ఆయుధాలను తలకిందులుగా చేసి ఆశోక్ శస్త్రకి శ్రద్ధాంజ ఘటించి,రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరించుకున్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన , పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తాందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇతరుల కోసం ప్రాణాలను సైతం అర్పిస్తుందని తెలియజేశారు. పోలీసులు నిస్వార్థమైన సేవలను అందిస్తారని వారికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి సంవత్సరం అమరవీరులను స్మరించుకుంటూ వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని వారి కుటుంబ సభ్యులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాంటి సహాయ




సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని సూచించారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అక్టోబర్ 21న ప్రతి సంవత్సరం జరుపుకునే అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) 65 సంవత్సరాల క్రితం లడక్ సమీపంలో భారత సరిహద్దుల్లో పహారకాస్తున్న మన పోలీసు సిబ్బందిపై చైనీయులు దాడి చేశారని,ఈ ప్రదేశాన్ని హార్ట్ స్ప్రింగ్‌గా పేర్కొంటారని,1959 అక్టోబర్ 21న ఆ సమయంలో విది నిర్వహణలో వీరోచితంగా పోరాడి చైనీయుల చేతులలో అసువులు బాసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల వీరమరణం సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే దినోత్సవాన్ని అమరవీరులను స్మరించుకుంటూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారి సంస్మరణ ఆదిలాబాద్ జిల్లా నందు పది రోజులపాటు, ప్రజా హిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నార్త్ తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘవిద్రోహశక్తులతో ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. అసువులు బాసిన పోలీసు ప్రతి ఒక్కరి స్ఫూర్తి బాటలో జిల్లా పోలీసు యంత్రాంగం కొనసాగుతుందని తెలియజేశారు. జిల్లాలోని అమరవీరులను, వారి త్యాగాలను స్మరించడానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు వారి ముఖ చిత్రాలతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు,డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, కమతం ఇంద్ర వర్ధన్, డిఎంహెచ్వో నరేంద్ర రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్, రెండవ బెటాలియన్ అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడ్డ తమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్ళీ తెరమీదికి తీసుకువచ్చాం

### - ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు ప్రత్యేకించి సిర్పూర్ నియోజకవర్గానికి కేసిఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని,



తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మరుగున పడిపోయిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్ళీ తాను అసెంబ్లీలో పలు సందర్భాల్లో లేవనెత్తి తెర మీదకు తెచ్చానని అన్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని తెలిపారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు విషయంలోనే కాకుండా జాతీయ రహదారి నిర్మాణం విషయంలో కూడా తను చొరవ తీసుకున్నానని తెలిపారు. హ్యామ్ ఫేస్ 1 రోడ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గానికి కేవలం 40 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రోడ్ల బిటి రెన్యూవల్ మాత్రం మంజూరు చేసి, బెల్లంపల్లి నియోజకవర్గానికి 100 కిలోమీటర్లు మంజూరు చేసిందని ఈ విషయమై హైకోర్టులో తాను రిట్ పిటిషన్ దాఖలు చేశానని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గానికి కూడా 100 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రోడ్లు హామ్ ఫేస్ 1లో సాధిస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో 6 వేల కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోయాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే పనులు మొదలుపెట్టి వర్షాలు పడే లోపు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని హితవు పలికారు. మంగళవారం కర్జవెల్లి నుండి గూడెం రహదారి మార్గంలో జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఏడీఏ మనోహర్, వ్యవసాయ శాఖ అధికారి కార్తీష, హౌసింగ్ ఏఈ సాహిల్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు డోకే రామన్న, కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, భాజపా నాయకులు చౌదరి నానయ్య, రంగన్న, సత్తన్న, ఎర్రయ్య తదితర కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలి

### - రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో పోడు భూముల




రైతులకు పట్టాలు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాలకు సంబంధించిన పేద రైతులు గత 50 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, భూమిని ఆధారంగా చేసుకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, పోడు భూముల విషయంలో పట్టాలిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంతవరకు ఇవ్వకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యం చేయడమేనని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని, పట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం వలన రైతు భరోసా పంట రుణాలు పొందలేక పోతున్నారని, బయటి వారి దగ్గర అప్పులు తెచ్చుకొని సాగు వ్యవసాయానికి ఖర్చు చేస్తే అకాల వర్షాల వలన పంట నష్టం జరిగి పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని లేని ఎడల రైతులతో కలసి పట్టాలు వచ్చేవరకు రైతులను కూడగట్టి పోరాడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్ రైతు సంఘం భీమిని మండల కార్యదర్శి, చప్పిడి అన్నారావు, దుర్గం ఇస్తారి, జుమ్మడి శ్యామ్ రావు, దుర్గం బిక్కయ్య, చప్పిడి భీమయ్య, బుర్రి సంతోష్, చప్పిడి చిన్నయ్య, జాడి పోచయ్య, చప్పిడి పెంటయ్య, జుమ్మడి సువాస్, చప్పిడి బుద్ధుల్, నజీర్, దుర్గం ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేలో

### అందరూ పాల్గొనాలి..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పిలుపు



### - ఈనెల 25 తో ముగియనున్న సర్వే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganaris- ing అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు,సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు

## చట్టాన్ని చేతిలోకి తీసుకొనే అధికారం ఎవ్వరికీ లేదు

### - ఇతరుల మొబైల్ ఫోన్లను బలవంతంగా చెక్ చేసి దౌర్జన్యం చేసిన ఇద్దరు పై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**మావల,అక్టోబర్21, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రాళ్ల బండి మహేందర్, బండారి సంతోష్ లపై మావల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారుఅక్టోబర్ 20, 2025 రాత్రి 9:30 గంటలకు, ఫిర్యాదుదారు షేక్ సల్మాన్, తండ్రి మోయిన్, వయసు 25 సంవత్సరాలు, మావల పోలీస్ స్టేషనులో ఫిర్యాదు నమోదు చేశారు 20-10-2025 ఉదయం 11:30 గంటల సమయం, షేక్ సల్మాన్ తన స్నేహితుడు ఇమ్రాన్ ఖాన్ తో ఆదిలాబాద్ లోని ఎం.ఎస్. బేకరీ, దస్నపూర్ వద్ద స్నేహితులైన అమ్మాయిలను కలిసేందుకు వెళ్లారు. అక్కడకి రాళ్లబండి మహేందర్, సంతోష్ మరియు మరికొందరు వ్యక్తులు వచ్చి, అమ్మాయిలకు సంబంధిన అభ్యంతరకరమైన ఫోటోలు మీ ఫోన్ లో ఉన్నాయి అని వారి సెల్ ఫోన్ లాక్కొని, వారిని దుర్భాషలాడి, చేతితో కొట్టడం చేశారు. తదుపరి పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.తదుపరి వారు అమ్మాయిలను బేకరీ నుండి బయటకు పంపించారు. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి మావల సీఐ కర్ర స్వామి ఆధ్వర్యం లో దర్యాప్తు కొనసాగుతుంది.చట్టం ప్రతి ఒక్కరికి సమానమేనని,ఎవరైనా ఎలాంటి సమాచారం అయినా పోలీస్ లకు అందజేయాలి, పోలీస్ చేయవలసిన పనులు మీరు చేయరాదు అని తెలిపారు. ఇష్టారీతిగా ప్రవర్తిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగజేస్తూ ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఇతరుల మొబైల్ ఫోన్లను బలవంతంగా లాక్కొని చెక్ చేయడం, చట్టం ఉల్లంఘనలకు పాల్పడినట్లే, వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛ కు భంగం కలిగించి నేరాలకు పాల్పడితే వారిపై పోలీస్ చర్యలు తీసుకుంటూ ప్రజారక్షణలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ మృతి తీరని లోటు

**కడెం, అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్** : కానిస్టేబుల్ ప్రమోద్ ఇటీవల దుండగుల దాడిలో మరణించిన సందర్భంగా కడెం మండలంలోని మాసాయిపేట గ్రామస్తులు మంగళవారం అంబేద్కర్ విగ్రహం ముందర ఆదరణ ఎన్జీవో డైరెక్టర్ ముంజ



ప్రసాద్ గౌడ్ అధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోద్ మృతి తీరని లోటు అని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చూడాలన్నారు. ఇందులో నాళం శ్రీనివాస్ , ఎస్కే హైమద్, రత్నాల రాజేష్,దుర్గం రాజేష్, ముంజ తిరుపతి , నేరెళ్ల రవి, తొట్ల ఓజన్న ,మాసం మహేష్, కుంటాల పెద్ద నర్సయ్య, వేల్పుల నర్సయ్య, గడ్డం రాజన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వారసంతలో సెల్ ఫోన్ల చోరీలు..భయపడుతున్న ప్రజలు

**బేల, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్** : బేల మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వారసంతలో సెల్ ఫోన్ల చోరీకి గురవుతున్నయి. దీంతో సంతకు వచ్చే ప్రజలు భయపడుతున్నారు.ప్రతి బుధవారం కూరగాయలతో పాటు నిత్యావసర సరకుల కోసం మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున



వస్తారు.దీనినే అదునుగా చేసుకొని దొంగలు గుట్టు చప్పుడు కాకుండా తమ పని కానీస్తున్నారు. గతంలో విలువైన సెల్ ఫోన్లు,ద్విచక్ర వాహనాలు చోరీ కి గురైన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇక నైనా వారసంతలో నిఘా నేత్రలు ఏర్పాటు చేయాలనీ స్థానికులు కోరుతున్నాను.

## ఈ నెల 25వ తేదీలోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీలోగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ. లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, ఇందు కొరకు www.telangana.gov.in /telanga- narising వెబ్ సైట్ లో సందర్శించాలని తెలిపారు.

## రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్కు సన్మానం

**జన్నారం, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్** : జన్నారం మండలం రోటి గూడ గ్రామానికి చెందిన సమితి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్ను మంగళవారం శివశక్తి సామాజిక సంక్షేమ



సమితి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. గల్ఫ్ లో అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో, అక్కడ రకరకాలుగా మృతి చెందిన మృతదేహాలను కుటుంబాలకు చేరవేయడంలో పాలాజీ శ్రీనివాస్ ఎంతగానో కృషి చేశారని, అలాంటి వ్యక్తిని సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సన్మానించిన వారిలో శివశక్తి సామాజిక సంక్షేమ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## దుప్పట్లు సీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడి గొండ అక్టోబర్ 21. సూర్య మేజర్ న్యూస్.** ఎమ్మెల్యే సొంత దీపావళి పండగ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సొంత డబ్బులతో నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు స్వీట్లు అందజేశారు. ఎమ్మెల్యేఅనిల్ జాదవ్ మాట్లాడుతూ దీపావళి అందరి ఇంట్లో జరగాలని అలాగే తనను పెంచి పెద్ద చేసిన రాజురా గ్రామానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు. గ్రామంలో ఉన్న వారందరి తన కుటుంబ సభ్యులేనని రానున్న రోజుల్లో గ్రామాన్ని అభివృద్ధి బాటలో పరుగులెత్తిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు రాజుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పాలన పథకం అంగన్వాడీలకి కీలకం...జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కేంద్రంలోని బలరాక్షక్ భవన్‌లో మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాలన పథకంపై ఐసీడీఎస్ సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలన పథకం లక్ష్యాలు, అమలు విధానం, డేటా సేకరణ పద్ధతులు, మొబైల్ అప్లికేషన్ వినియోగం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లీడ్ రాజారామ్ ప్రసాద్, ప్రోగ్రామ్ అధికారి మాణికప్ప ప్రధాన శిక్షణదారులుగా పాల్గొన్నారు. అనంతరం వారు రిక్షా కాలనీ, సంజయ్ నగర్, మహాలక్ష్మి వాడ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, కేంద్రాల పనితీరును పరిశీలించారు అనంతరం అధికారులు జిల్లా కలెక్టర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. పాలన పథకం అమలు పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాలన పథకం అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని, పిల్లలు, గర్భిణీలకు శారీరక, మానసిక అభివృద్ధికి సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సమగ్రంగా పనిచేస్తే గ్రామస్థాయిలో సానుకూల మార్పులు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, సీడీపీఓలు సౌందర్య, శారద, ఉమాదేవి, నర్సమ్మ, వినూత్న, డీఎంసీ యశోద, సూపర్వైజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎంఆర్ఎస్ బాలికలు-2 కళాశాలలోఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభించిన కలెక్టర్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ గ్రామీణ మండలం బంగారు గూడలోని టీజీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజ్ (బాలికలు)-2లో ఎక్సలెన్స్ సెంటర్ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ - సి ఓ ఇ) కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వృద్ధి, అభివృద్ధికి ప్రతీకగా రూపొందించిన చార్టును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఐఐటి, నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో విజయం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును ముందస్తుగా పరిగణనలోకి తీసుకొని టిజీఎంఆర్ఎస్ మెరుగైన అభ్యాసం, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ వివరించారు. అంతకుముందు కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా కేప్టెన్ సలీమ్ ఉద్దీన్ లక్ష్యాలు, విజన్, విద్యార్థుల విద్యాసంబంధిత ప్రతిభను, అభివృద్ధిని ప్రోత్సహించే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ కరీం అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ జి. పల్లవి, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా

## దుబాయ్‌లోఎంపీ వంశీకృష్ణ చర్చలు

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి



ఎంపీ గడ్డం వంశీకృష్ణ దుబాయ్‌లో ప్రముఖ సంస్థలకు చెందిన పెట్టుబడిదారులతో సమావేశమై పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. అలాగే గనులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎడ్యుకేషన్ మరియు హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

### బస్తీ ఆసుపత్రిని సందర్శించిన

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలోని హమలివాడ బస్తీ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉపకేంద్రములు బస్తీ దొఖానాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో బుధవారము, శనివారము వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. సరైన సమయంలో, సరైన మోతాదులో టీకాలు ఇప్పించాలని ఆదేశించారు. తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటివి ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. డ్రై డే పాటించాలని, ఇంటి పక్కన ఇంటిలో నీరు నిలువ లేకుండా చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా తల్లి బిడ్డల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని, గర్భవతులను నమోదు ఆసుపత్రులలో ప్రసవాలు, సిజేరియన్లు వద్దు అనే నినాదం తో ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో నేటి నుండి అయోడిన్ డెఫిషియన్సీ ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కలిగించా రు. జిల్లాలో పొగాకు ఉత్పత్తులు, వాటి ద్వారా అనర్థాలు పిల్లలకు మానసిక ఆరోగ్యంలో అవగాహన కలిగించడం చేపట్టాలని కోరారు. వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలతో చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, పద్మ, డి పి హెచ్ ఎన్ పాల్గొన్నారు.



## ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేను కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన ఖర్గేను బెంగుళూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఖర్గే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యేతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో మెజారిటీ వస్తుందన్నారు.



## వార్డెన్ ను వేధించిన అధికారి పై చర్యలు తీసుకోవాలి- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు.

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట ఎస్ సి బాలుర వసతి గృహం వార్డెన్ రాజగోపాల్ ను వేధింపులకు గురి చేసిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి. హాస్టల్ పిల్లల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన బిల్లులను మంజూరు చేయకుండా, నిర్లక్ష్యం చేయడమే, కాకుండా వ్యక్తిగతంగా అవమానపరుస్తూ తీవ్రంగా మనోవేదనకు గురి చేసిన అధికారి వేధింపులు తట్టుకోలేక శనివారం రోజున ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హాస్టల్ వార్డెన్ రాజగోపాల్ కు తక్షణమే న్యాయం చేయాలని శ్రీహరి కోరారు. బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా, ఇదే విషయమై వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించుటకు సహకరించాలని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దుర్గా ప్రసాద్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్ జీ ఓ యూనియన్ మంచిర్యాల జిల్లా కోశాధికారి ఎ. సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి, జాయింట్ సెక్రటరీ సురేందర్, పబ్లిక్ సెక్రటరీ యూసుఫ్, రాజేందర్, మంచిర్యాల యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, అజయ్ ప్రశాంత్, విజయ, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు గంగారం, సంజీత్ రావు జిల్లా వసతి గృహాలు సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు మోహిన్, కార్యవర్గ సభ్యులు ధర్మానంద్ గౌడ్, కుమార్, సునీత, కిషోర్, సుభద్ర, సుధాలక్ష్మి, జయ శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా ముదుగు ప్రవీణ్ కుమార్

**జన్నారం, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ కు చెందిన ముదుగు ప్రవీణ్ కుమార్ ను నిర్మల్ జిల్లా బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా మంగళవారం నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేసిన ముదుగు ప్రవీణ్ కుమార్ ను యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమితులైన ముదుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనకు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని, తనను నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## దండారి ఉత్సవాల్లో పాల్గొని ఉత్సవాలకు పదివేలు ఇచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.




**నేరడిగొండసూర్యమేజర్ న్యూస్.** మండలంలోని బంధం రేగడి గ్రామంలో ఆదివాసీల దండారి ఉత్సవాలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు గుస్సాడీలు మహిళలు మంగళ హారతులతో సాంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దండాలు నృత్యాలను వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే దండారి ఉత్సవాల గురించి మాట్లాడుతూ ఆదివాసులు ఎంత గొప్పగా జరుపుకునే దండారి పండుగకు సహాయం అందించాలని గత ముఖ్యమంత్రి కేసీఆర్ చెక్కులను ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దండారి ఉత్సవాలకు పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గులాబ్, నానక్ సింగ్, అనిల్ యాదవ్, రమేష్, నజీర్, రాజు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవన దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నరకాసుర వధ - దహనమైన భారీ ప్రతిమ

**మందమర్రి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

ధర్మం అధర్మం మీద సాధించిన విజయాన్ని తెలిపే ప్రసిద్ధ ఇతిహాస ఘట్టం నరకాసుర వధ ఉత్సవాలను పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో గల శ్రీ వన దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం రాత్రి భక్తి, సంస్కృతి, సమాజ ఐక్యతకు చిహ్నంగా భారీ నరకాసుర విగ్రహాన్ని పటాకులతో దహనం చేశారు. నరకాసురుడు భూమాతకు కుమారుడు, ఆయన అహంకారంతో దేవతలను బాధించడంతో భూదేవి అవతారమైన సత్యభామా, శ్రీకృష్ణునితో కలిసి అతన్ని వధించింది. ఈ సంఘటనను స్మరించుకోవడానికే నరక చతుర్దశి సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి దీపావళిని జరుపుకుంటారని పురాణాలు చెబుతాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పగడ్బందీగా చేపట్టాలి ... జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి కోత ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం కోసం వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగా పరిశీలించాలని, ప్రతి వేయింగ్ మిషన్‌కి తప్పనిసరిగా స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. టార్పలిన్‌లు, గన్ని సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని, లారీలు, కూలీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్ 9182958858ను సంప్రదించవచ్చని తెలిపారు.కొనుగోలు ఏజెన్సీల సిబ్బందికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, హార్వెస్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలు వివరాలను తమకు అందజేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## - ప్రజలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని



తెలిపారు.www.telangana.gov.in /telanganarising అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# భాష్యం పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు

**నిర్మల్,అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో దీపావళి వేడుకలు అంబరాన్నంటాయి.నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాష్యం పాఠశాలలో విద్యార్థులు క్రాకర్స్ కాలుస్తూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండగ వేడుకలను జరుపుకున్నారు.ఈ



సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కౌశిక్,ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయమే దీపావళి పండగ అని కొనియాడారు.అంతేగాకుండా విద్యార్థులు టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్లో సత్తా చాటిన

# స్లేట్ విద్యార్థులు

**జన్నారం, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని విద్యా భారతి హై స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 లో నిర్వహించిన జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్లో స్లేట్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారని ఆ పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లాస్థాయి చెస్ టోర్నీలో సాహిత్, నిహల్ వర్మ, బాలికల విభాగంలో రిషి మనోజ్ఞ, అధ్య శర్మ, అండర్ 14 బాలుర విభాగంలో స్లేట్ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు మంతెన సంతోష్, బానోత్ జోష్నా, నగేష్, కృష్ణ లు అభినందించారు.



# వైద్య వృత్తిలో రాణించి పేదలకు సేవలు అందించాలి- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

## -అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**భైంసా టౌన్,అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ విద్యార్థులు ఎంబిబిఎస్‌లో సీటు సాధించడం అభినందనీయమని వైద్య వృత్తిలో రాణించి పేదలకు సేవ చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం భైంసా లోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ లో అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 25 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ లో లో సీటు సాధించిన సందర్భంగా వారిని శాలువాతొ సత్కరించి అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్యులు అవసరమని, భవిష్యత్తులో డాక్టర్లు అయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించాలన్నారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన తల్లిదండ్రులను విస్మరించవద్దన్నారు. తల్లిదండ్రులు దైవంతో సమానులని పిల్లల కోసం వారి ఎండనక, పగలనక శ్రమిస్తా రన్నారు. భైంసా ఏరియా ఆసుపత్రి ని మరింత అభివృద్ధి పరుస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. విద్యతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ సతీష్ పవడాక్టర్ సతీష్ పవార్, ఏరియాఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్, వైద్యులు అనిల్ పద్మావతి మాట్లాడుతూ వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని భవిష్యత్తులో అనుకున్న రంగంలో సక్సెస్ అయి వైద్య సేవలు చేపట్టాలని సూచించారు. మండల విద్యాధికారులు సుభాష్, చంద్రకాంత్, ఉపాధ్యాయ సంఘ నాయకులు బి. వి. రమణారావ్, వినోద్, శంకర్, భాజిరెడ్డి, శ్రీనివాస్ గంగాధర్ తో పాటు పలువురు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విద్యారంగాన్ని అభివృద్ధి పరచడానికి అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తమ అనుభవాలు పంచుకుంటూ, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిఎఫ్.వో.దత్తురామ్ పటేల్,సీనియర్ నాయకులు సొలంకి భీమ్ రావ్ తో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఈ నెల 22వ తేదీలోగా ప్రతి ఉద్యోగి

# వివరాలు నమోదు చేసుకోవాలి

## - జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న జిల్లాలో పనిచేసే ప్రతి ఉద్యోగి పోర్టల్ లోని హెచ్.ఆర్. మాడ్యూల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, చరవాణి నెంబర్



నవీకరించుకోవాలని, అన్ని వివరాలు నమోదు చేసుకున్న తర్వాత అక్టోబర్ నెలకు సంబంధించిన వేతన బిల్లులు ప్రాసెస్ చేసుకోవాలని, ఒకవేళ వివరాలు నమోదు చేసుకోనట్లయితే డి.డి.ఓ. లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ లో ఓపెన్ కాదని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను డి.డి.ఓ.లు కచ్చితంగా నమోదు చేయాలని, వివరాలు నవీకరించుకోని వారికి అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాలు మంజూరు కావని తెలిపారు. సి.పి.ఎస్. పరిధిలో వచ్చే ఉద్యోగులు సైతం తమ వివరాలు పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ కు అనుసంధానం చేసుకోవాలని, బ్యాంకు ఖాతా నంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్, జిమెయిల్ అడ్రస్, చరవాణి నెంబర్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు.

# ప్రముఖ ప్రజాకవి గంగారం కూర్మే మృతి. కవుల సంతాపం

**నేరడిగొండ అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

మండలానికి చెందిన ప్రముఖ ప్రజాకవి గంగారాం కుర్మా మంగళవారం పరమపదించినారు. తెలంగాణ రాష్ట్ర రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదారి నారాయణ, అయితా రం ముచ్చట్ల సాహిత్య సభ్యులు బొల్లారం బాబన్న, లక్ష్మీనారాయణ రవికాంత్ జాదవ్ త్రివేణి, గడ్డం భీమ్ రెడ్డి,అడేళ్లు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. బంగారం కురుమే మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం వ్యక్త పరిచారు. గంగారం కూర్మే మరణం సాహితీ లోకానికి తీరనిలోటన్ని కవులు పేర్కొన్నారు. గంగారం కుర్మే రచించిన పునాదిరాయి ముద్దుగుమ్మ దమ్మ పతం శిలాఫలకం ఆనవాళ్లు తదితర కవిత్వం సాహిత్యంలో చెరగని ముద్ర వేశారని పలువురు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పలువురు రాజకీయ నాయకులు కవులు ప్రజలు గంగారాం కుర్మే అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు

# ఇప్పించండి... ఏడిఏ రామచంద్రుడు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని ఖానాపూర్ ఏ డి ఏ రామచంద్రుడు ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ టీకాలను ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపినారు. పశువుల పెంపకం దారులు పశువులకు తప్పకుండా టీకాలు ఇప్పించాలని అన్నారు. వ్యాధి సోకిన పశువులు నీరసించి పోతాయని, నోటి నుండి చొంగ కారుతుందని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని, గిట్టలలో పుండ్లు అవుతాయని అన్నారు. నివారణ కొరకు పశువుల పాకను శుభ్రంగా ఉంచాలని, నాలుగు నెలల వయసు దాటిన దూడలకు, పెద్ద పశువులకు, చూడి పశువులకు ఏడాదికి రెండుసార్లు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని అన్నారు.